మా॥ రా॥ రా॥ శ్రీ గారికి.

Reg. No. M. సం॥రం. చందా 3—0—0.

# స్వతంత్రరైతు

ప్రతి శుక్రవారము ప్రకటింప బడును.

సంపాదకుడు:— దేశిరెడ్డి శేషురెడ్డి.

సంపుటం ౧ ౧౯౩౧ అక్టోబరు తే ౧౬ ది శుక్రవారము. సంచిక ౪

## వ్యాఖ్యలు.

"శరీరారోగ్యమునకు హానికరమగు వ్యాధిని తొలగించక పైపై పుటమరించి బొబ్బల నిర్మూలించిన వైద్యునికి లాభముండునేమో గాని రోగికి ఏమి ప్రయోజనము?" మా రయితు సోదరి భావ తరంగము లతి చిత్రములు. ఎలుకల సింగి పద్దకు గడ్డను పోయిన నెట్టి వానికైనను నాటిగ తినులగల కూట చెప్పుట మన మెరుగనిది గాదు. వ్యాధికి కారణము శరీరారోగ్య లోపము శరీరారోగ్యమున లోపమును చక్కబెట్టుటయూ, శరీరమునే రూపుమాపుటయూ, అనారోగ్యమును నిర్మూలించుటకును శరీరమును కాపాడుకొనుటకును వైద్యుడు ఆలోచించును గాని, వ్యాధిని పరిమార్చుటకు శరీరమును ముగింప గడంగు వైద్యన్నము ఇంతవరకు మా దృష్టిపథమున బడదు. వెలుపలనుండి శరీరమున ప్రవేశించు అంటు వ్యాధి పురుగులు శరీరమును ప్రవేశింపకుండ జూచుట వైద్యుని ప్రథమ ధర్మము. ప్రవేశించిన తరువాత, శరీరము చెడకుండుటకయి సర్వౌషధముల సూక్ష్మములను వశింపజేయుట వైద్యుని రెండవ ధర్మము. మిత్రుల వలనవలె జమీందారీం ప్రవేశించిన కీటకముల నిర్మూలించి ఇంతవరకు ఇట్టి క్రిముల మూలమున చెడిన శరీరము చక్కబరచుటకు పరియగు వైద్యుల నారసి రోగి తన శరీరము కాపాడుకొనగలడని జమీందారీ రయితు పత్రికాముఖమ్ముల గ్రహింప వలసియున్నది.

... ... ...

"దైవ ప్రేరితమయిన ఒక మిడుతల దండువలె" "ప్రాగ్వధరులగుటవల్ల" "పుణ్యాత్ములయిన" వారిని "దంతములేని మందగాములకు", నా యాతనము లగ్ని పర్వతములు" గానున్న నిక దైవ ప్రేరిత మెట్లు గలదు. సంకల్ప మాత్రముననే కోట్ల బ్రహ్మాండము జన్మించు నీ మిడుతల దండునకు వెంటనే ఆ దైవము అగ్ని పర్వతములను నిర్మింపక పోయినదో, లోక మెట్లు మనగలదు మన్ను, పాగుచేసి, ఇత్తి పెంచి, వెన్న తీసిన తరువాత భయంకర కంటకముగా నోళ్ళవే మిడుతల దండు బయలు వెడలినను నోరు లేని బీద రయితును అపన్నాణం కల్పనకు జగదీశ్వరుడు కాపాడక పోయిన లోక మెట్లు? ఇట్టి క్రిమికీటకముల పాలబడి మడియదా."

... ... ...

స్థానిక సంఘముల ఎన్నికలు మనకు క్రొత్తలుగావు ఎన్నికలంటే దినచర్యలయిపోయాయి. వీనియందు గల మంగళ దుర్గుణములు ప్రతి ఓటరుకు కరతామలకాలు. అసత్యాలు, మోసాలు, ప్రోనోట్లు, చీకటి కొట్లలో బిగింపులు, అదనుకు అసామి వారిళ్ళు, అప్పులవాండ్లచేత జప్తీలు, ముందు జాగ్రత్త పడుచు ఓటర్లు జాబితా అనుకూలంగా పెంచడాలు, పన్నులు కట్టలేని బీద ఓటర్లకు తామే పన్నులు కట్టడాలు, ఎప్పుడూ మొగం జూడని వారిని అతి స్నేహం గలవాని వలె చిరునవ్వుతో ఆలింగనముతో యోగక్షేమము లారయడాలు చిత్తాలు ఇక గరావా అసామీలనిపించుకోడానికి నివాసాలు మాళ క్షౌరాలు, అప్పుడే విప్పిన చలవ మడతల ధారణం, మిత్రులింటికి ఉదయం సాయంత్రం కాఫీహోటల్ సంతర్పణలు, టాక్సీ కార్లలో ఊరేగింపులు. కొరవ ఈనాటికి.

... ... ...

జమీందారీ గ్రామాలలో ప్రచారము గావించి, ప్రజలకు విద్యాగంధం అలవరచడం అందరికి వాంఛనీయమే. జమీందారీ గ్రామాలలో జమీందార్లకయి తిరుగబడుడని ప్రచారం గావించే టప్పుడు, ఒకటి విత్తిన నొకటి ఫలించదు తప్పదు. ఏ మహోద్దేశము నయినను నిష్కల్మష హృదయముతో సంకల్పిస్తే, జయప్రదము గాక లదు; కాకున్న విపరీతము గాక పోదు.

## ఆంధ్ర రాష్ట్రము.

ఆంధ్రుల గుణగణములను గూర్చి ఇంతకు కన్న వేగ విమర్శింప దలచితిమేని మహోపద్రవము సంభవింప వలయును. ఇతర భారతీయులచేత కేవలము ఆంధ్రులు వాగ్యుద్ధముచేయువారే గాని, కార్యవాదులు గారను విషయము దినదినము స్పష్టమగుచునే యున్నది. మహోత్కృష్ట ఆదర్శములను కనుగొనుటలో ఆంధ్రులే ముందటివారు. వానిని చక్కగా ప్రతిపాదించుట యందును ఆంధ్రులే ప్రథములు. అయినను కార్యాచరణమునకు వచ్చునేసరికి మన.. సంకల్పము వదలివేయుట, ఆంధ్రుల లోపమే యన వలయును గదా.

ఆంధ్రరాష్ట్ర సంపాదనకు కష్టముతో నాందోత్సవము గావించి, సకల మండలములయందును దిగ్విజయము గాంచి ఆంధ్రలక్ష్మి పరిత్యాగమునకు వేరు పరస్పర వైమనస్యములకు లోనగుట విచారకరముగదా. ఆంధ్రవిశ్వవిద్యాలయ సమస్య యొకటి ఇన్నివిధములగనే ఆంధ్రులను వికలచిత్తుల గావించి, తుదకు విచిత్ర రూపమును దాల్చ వలసి వచ్చినది. తన్మూలమున పరిష్కారమార్గమును బొందజాలక, వలసినంత జనసానుభూతిని బడయజాలక పోతిమి. ఇంతియుగాక, ఈ విశ్వవిద్యాలయస్థాన నియామకము ఆంధ్ర హృదయమును చీలికలు గావించుటచేత ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకత వెనుకబడినది. ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు వచ్చిన భేదభావములే, రాష్ట్ర సమస్యకును అంటగట్టబడినవి. ఇటీవల మద్రాసునందు జరుపబడిన అఖిలాంధ్ర రాష్ట్ర సభలో నీవిషయము ముందునకు వచ్చినది. రాయలసీమవారు విశ్వవిద్యాలయమునకు విముఖత చూపుటవల్ల రాష్ట్ర నిర్మాణమునకు అడ్డు తగులుట మన దురదృష్టము. సర్కారుల వారిదిపై చేయిగా గలదను భీతి వారిని పీడించుచున్నది. తన్మూలమున రాష్ట్రావశ్యకతను పోరాడుట అటుండ, సీట్లకుగా పోట్లాడుకొనుట ముందునకువచ్చి, తోడి సోదరుల ముందర ఎగతాళికి పాలుగావలసివచ్చినది.

రాష్ట్రీయ సిద్ధాంతములతో తలయెత్తిన ఆంధ్రావని, తన పట్టుకొమ్మను వదలక అఖిల భారతీయ రాజకీయములకు దూకిన సందర్భము గలదు. గాని ఎన్నియో వత్సరములు గావించిన కృషినంతటిని క్షణికములో కాలదన్నివేసి, మరొక దానిని గబళించుకొనగ నెంచుట నిరాశయగునుగాని సంకల్పసిద్ధి గాజాలదు.

ఆంధ్రుల తదనంతర మెంతకాలమునకో, కనులు విప్పిన ఉత్కళుల సంకల్పము నెరవేరనున్నది. వారికి ప్రత్యేక రాష్ట్రమును నిర్మించుటకు తగిన ఏర్పాటులు జరుగుచున్నవి. వారేకగ్రీవముతో, తదేకదీక్షవారై కృషి సలిపి, ఫలితమును బడయగలిగిరి.

గాని, ఆంధ్రులమగు మనము, అన్య సంకల్పము వారయి ఉట్టికి స్వర్గమునకు దూరస్థులమయితిమి. ఇకనయినను ఉత్తర సర్కారులవారు తామే ఉత్తములనియు రాయల సీమవారు తాము వెనుకబడి యుంటిమని భ్రమను వీడి నిజస్థితిని గమనింపవలసియుండును. ఇంతియు గాక, ఆంధ్రులు ఒక మద్రాసు రాజధానియందు మాత్రమే గాక, ఎక్కువ నయిజాము నందును, కొంత బొంబాయి రాష్ట్రమునందును గలరు. స్వరాజ్య ప్రణాళికయందు ఫెడరల్ విధానము అమలునకు రానుండవును, రాష్ట్రములు భాషాప్రయుక్తములుగ పునర్విభజనము సలుపబడగలవు. అపుడు భాషాసూత్రముపై నన్య రాష్ట్రములు చేర్చబడియుండు ఆంధ్రులను సయితము ఆంధ్రరాష్ట్రమునకు చేర్చి, భరత వర్షమున నగ్రపీఠము నలంకరింప జేయవలసిన విధి తమదనియు ఆంధ్రులు గ్రహింతురుగాక. మహదాశయములవారనియు, కార్యదక్షులనియు, నిపుణులమనియు మనము లోకమునకు తెలుపవలదా.

---

## కాంస్టేబిలు కథలు ఒకటవ రంగము.

గడచిన సంవత్సరము బ్రిటీషు దొరతనమువారు కాంస్టేబిల్ నాటకములో మొదటి రంగం ఆడించారు. వచ్చిన ప్రేక్షకులంతా పరిదర్శనం చూచారుగాని, ఒకరికి గూడ తృప్తి గనుపడలేదు. పాత్రధారులు ఇటువంటివారని ఎవ్వరికీ తెలియదు. నాటకమూ అంత రసవంతముగా కవీశ్వరుడు మొదలుపెట్టలేదు. అడ్వర్టయిజుమెంటు గూడా సరిచెయ్యబడలేదు. అందుచేత నాటకానికి ఎక్కువ వసూళ్లు కాలేదు. ఖాళీబల్లలు హాలునిండితే, ఎంత మంచి నటకుడికయినా నిరుత్సాహంగానే వుంటుంది. ఇక యీ కొత్త ఆక్టర్లకు ఏమి దిక్కు తెలియలేదు. దానికి తోడు వారంతా చక్కగా చదివినవారు గారు. విదేశంలో సూక్ష్మముగా పరీక్ష చేయడానికి వచ్చిన పరిశోధకుల ముందర, ప్రతి వాక్యానికి ప్రాంప్టింగులు మొదలుపెట్టితే, చూచేవారికి నవ్వులు పట్టరాలేదు. ఎంగులేండి మిగిలిన కథ మొదటిరంగం ఫెయిలు అయింది. అక్కడకు అగౌరవాలు జరిగినాయి. నాటకమాడించిన కంట్రాక్టరుకు నష్టం వచ్చింది. ఇంతటితో విరమించవలసినాడుగాని గౌరవంగా మరొకసారి విజయవంతముగా చేస్తానన్నాడు.

—

## రౌండు టేబిలు రెండవరంగము.

గతదిన సభయందలి లోపములను గ్రహించి బోరతేజము వారెటు లయినను రెండవ సభను జయప్రదము గావింపవలయుననియే తలచినట్లు ఊహించవచ్చును. దేశములోని అన్నికక్షల నాయకులను ఆహ్వానించబడిరి. ఒక జాతీయ మహాసభీయ పక్షము తప్ప మిగిలిన అందరును తృప్తికలిగించిరి గాని, జాతీయ మహాసభ్యులు హాజరయినచో చిక్కులు సులభముగ పరిష్కారమయి యుండెడియుండును.

ముఖ్యమైనది గాంధీగారి పయనము లోకమంతయు వారి రాక కెదురుచూచినది. వారు బయలుదేరినది మొదలు లోకము వర్ణింప సాగినది. బ్రిటను సంయమను జనాల చిత్తమును మహాత్ము నాకర్షింప సాగెను. బీద జనముల పాలిటి కల్పవృక్షమనిపించుకొనెను. ధనవంతుల పంచను నివసించుటకైన నొప్పుడమ్యెను. గాని రౌండు టేబిల్ భారమంతయు మహాత్మునిపైన బడియున్నది. కాంగ్రెసునకు మహాత్ముడొక్కడే ప్రతినిధి గావున కాంగ్రెసునందు భేదభావములను కల్పింప సాధ్యముగాదు. హిందు సంఘ ప్రతినిధులగు మాలవ్య మూంజిగారలు మహాత్మునకు అండయగుటచేత హిందువులలో భిన్నాభిప్రాయము ఉదయించుటకు సాధ్యము కాలేదు. ముసల్మానుల యందును భావము యెట్టిదయినను విశమత్యము చెక్కు చెదరలేదు.

ముసల్మానులు అపరిమిత వాదులయి హిందువులను లోంగదీయ యత్నించుచుందురు. గాని యితర అల్పసంఖ్యాకులు తమ స్వాతంత్ర్యముల గూర్చి పట్టుదల చూపుటచే మరియొక చిక్కు తెచ్చిపెట్టినది. ప్రతి చిన్న సంఘము వారు ప్రత్యేక ప్రాతినిధ్యమును వాంఛించిన జాతీయ ప్రభుత్వమునకు పునాది ఎట్టుల వేయబడునో గ్రాహ్యముగుటలేదు.

ఒక జాతీయ రాజ్యాంగ నిర్మాణమున్నను ప్రత్యేక మతములను సాగించి చిత్రించినందున భేదభావములు దయింపగా, మతముల ప్రకారము ప్రాతినిధ్యము నొసగిన సంస్కరణ ప్రతిపాదమయిన మరునటి దినమునుండియే వివాదములు జనింపవా! రౌండు టేబిల్ వారు ఇప్పటికను యిన్ని వలలలో తగులుకొని తబ్బిబ్బులగుచుండగా, బ్రిటీషు ఎన్నికల హడావిడి వచ్చినది. దేశమంతయు కల్లోలములో మునిగిపోయినది. పార్టీ విజృంభణలు చెలరేగుచున్నవి. విదితమయిన ప్రతిదర్శనమునే ఆంగ్లభూమిని గప్పుచున్నది. పార్టీల పద్ధతి లోకమునకు మార్గసూచక చున్నవి. జాతీయ ప్రభుత్వమును కాపాడవలయునని వాదోపవాదము వాగములు హెచ్చుచున్నవి. దేశము సంకిగ్ధస్థితి యందుండునప్పుడు సామాన్య కాలపు సిద్ధాంతము లక్కరకు రావను మూలసూత్రము మీద నిప్పుడు ఎన్నికలు జరుగనున్నవి. ఈ సిద్ధాంతము విజయము నొందినచో, ఆంగ్ల రాజ్యమునందున నూతన శక మొదయింపగలదు. ప్రజా పాలనా పద్ధతికి కొంత అంతరాయము గలుగక పోదు.

ఇంగ్లాండు స్థితి యీరీతిని ఉండగా భరత వర్షమునను పరిస్థితులు అనుకూలముగ లేవు. ఇండియా ప్రభుత్వమువారు రానున్న విపరీత పరిస్థితుల నెదుర్కొనుటకు తగిన సన్నాహామును గావించుకొనుచున్నారు. వాగ్బంధనము గావించుటకు ప్రతికాశాసనము గావింపబడినది. ఆర్థిక లోపముల నవరించుకొనుటకు నూతన సుంకములను అమలు పెట్టిరి. రాజకీయ వాతావరణము సంతోష ప్రదముగ గాంచబడుట లేదు.

---

అక్టోబరు తే 20 దిన స్టేటు కౌన్సిలు నియమింపవలయునని వెంకటగిరి ప్రభువులు అత్యంతాతురత గనబరచి. రయితుల కెంతయు కృతకృత్యులయిరి. గాని జమీందారీ రయితుల యోగక్షేమములు కోరు కొందరు బుద్ధిగల రయితులు యీ కౌన్సిలు అంగనిర్మాణము పై చక్కని పునాదులు గలిగి నిర్మింపవలయుననియు ఇంత త్వరగా సమావేశ పరచిన వ్యవధి చాలదనియు, తెలియజేసినట్లు తెలియుచున్నది. అందువలన తే 20 వ సభలు జరుగవు. యీ నిర్మాణ విషయమున నిప్పుడు యిష్టాగోష్టి చర్చలు జరుగుచున్నవి. వివరములు త్వరలో తెలుపబడగలవు. అవి వెంకటగిరినుండి మా ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

◆ ◆ ◆

చీనా దేశములో క్వాంటను పట్టణమున జపాను సరకు లన్నిటిని విద్యార్థులు గొనిపోయి బహిరంగముగా [illegible] కేసిరి.

◆ ◆ ◆

అక్టోబరు తే 11 వ సుభాషచంద్రబోసుగారు జగత్ ప్రదర్శనము గావించి డి. ఐ. జి. అధికారిగారి నిషేధాజ్ఞను నుల్లంఘించి, ప్రవేశించినందున అరెస్టు చేయబడిరిగాని, వెంటనే విడుదలచేసిరి.

◆ ◆ ◆

ఆఫ్ఘనిస్థానములో కాబోలునకు వచ్చిన ఒక గ్రామస్థునితో పారసీక సార్జెంటు నిరసనముగా మాట్లాడినందుకు, నాదిర్షా గారు వానిని పనినుండి తొలగించుటయేగాక, వానికొక సంవత్సరము ఖైదు విధించెను.




# స్వతంత్ర రైతు.

శుక్రవారము.

౧౬—౧౦—౩౧.


# రాజకీయ తరంగములు.

౧

ఐరోపా మహా సంగ్రామానంతరము ప్రపంచ వాతావరణము మహా ఝంఝావేగముగ పరివర్తించుచు అనుక్షణము నూతన రూపమును దాల్చుచును, లోక కళ్యాణాదర్శముకై సకల యత్నముల కూలంకషముగ విమర్శింప గడంగుట ఎల్లెడల గాంచనగును. రాజకీయములందు శతాబ్దానుభవముచే నారితేరిన ఐరోపాయందలి దేశములన్నియు, తమ పూర్వ సిద్ధాంతములను కాలానుకూలముగా మార్చుకొని దేశాభ్యుదయమునకు ప్రాధాన్యము నొసగుచు, సిద్ధాంతములకు లోబడుటలేదు. 19 వ శతాబ్దమునందును 20 వ శతాబ్ది ప్రారంభమునను బహుజనవాక్సిద్ధాంతము (Democracy) మీద దేశములు పాలింపబడుచుండెను. గాని యీ సిద్ధాంతములు నేడు ప్రమాణములుగ పరిగణింపబడుటలేదు. ఇటలీ దేశమున ముస్సోలినీగారు ప్రజాభిప్రాయమునకు అనుకూలమగు నిరంకుశాధికార ముత్తమమని మహోత్సాహ లోకమునకు తెలుప కంకణము గట్టినారు. రష్యావారు సర్వాధికారమును రాజ్యాంగము బాధ్యత వహించును గాని, రాజ్యములోని వ్యక్తులకు స్వేయముగ నెట్టి బాధ్యతయు నవసరము లేదని తత్త్వము పాటుబడుచున్నారు. జర్మనీ దేశమెట్టి సందేశము నొసగు స్థితియందు లేదు. ప్రాచీన్న ఆమెరికాలవారు ఏనాడు ఆదర్శములవారు గారు. అందరికన్న పూర్వాచార సిద్ధాంతములలో ప్రసిద్ధిగాంచిన ఇంగ్లాండు దేశము నేడును ప్రజా ప్రభుత్వ సిద్ధాంతములకు తిలోదకము లొసగక తప్పదయ్యెను. నేడు ఇంగ్లాండునందు జరుగు ఎన్నికల హడావిడి మూలకారణ మీ సిద్ధాంత రాద్ధాంతము పయిన నిలచియున్నది. దేశపు దురవస్థను కాపాడగల జాతీయ ప్రభుత్వ మవసరమా, పార్టీ శిక్షణ కట్టుదిట్టములకు లోబడుటకయి దేశాభ్యుదయమును త్యజించు దొరతనము వాంఛనీయమా యను ప్రశ్నను నేడు తేలవలయును, ఎట్టి దేశాభిమాని యయినను. పార్టీ సిద్ధాంతములు గాని, రాజకీయ శాస్త్ర పరీక్షగాని, దేశసంరక్షణ తరువాతనే యని నిర్ణయింపక పోడు.

ఇట్టి తరుణమున ఇంగ్లాండునందు ప్రయోగించి, నిరుపయోగమని తెల్ల పరీక్షకు తేబడిన సిద్ధాంతములను మనము స్వీకరింప గడంగుట వెఱ్ఱితనము. రాజకీయ వేత్తలు రాజ్యాంగములను నిర్మించునప్పుడు, దేశపు సాంఘిక ఆర్థిక, నైతిక, నాగరిక, చారిత్రాత్మక, ఆధ్యాత్మిక, ఇత్యాది వివిధ వ్యక్తిత్వములను క్రోడీకరించి, తదన్వయమగు రాజ్యాంగమును నిర్మించి అమలున బెట్టెదరు. మరియు సజీవమగు రాజ్యాంగ మెప్పుడుగాని శాశ్వతకట్టుదిట్టములచే దిగ్బంధనము చేయబడదు.

రాజ్యాంగముయొక్క ప్రథమ కర్తవ్యము ప్రజాభ్యుదయము. అభ్యుదయమును సమకూర్ప జాలని ప్రభుత్వ మెట్టిదయినను నిరుపయోగమయినదియే. ఆంగ్ల ప్రభుత్వము ప్రజా ప్రభుత్వ సిద్ధాంతము మీదనే నిర్మింపబడియుండినచో, నట్టి రాజ్యాంగము భరత వర్షమున కెన్నడో ప్రసాదించి యుండవలసినదిగాని, ఇంగ్లీషు దొరతనమువారు జాతీయ దొరతనము అనగా: జాత్యభ్యుదయమునకుగా నిర్మితమైన దొరతనము నాదర్శముగా గల్గినవారు గనుకనే తమకొక రాజనీతి, భరత వర్షమునకు మఱొక నీతి అవలంబించిరి.

## భరత వర్షము.

భరత వర్షపు పరిస్థితులు వేరు. భరత వర్షమునందలి ప్రజాయత్త ప్రభుత్వము పాశ్చాత్య రూపకమయినదిగాదు. కాకున్నను, గ్రామజీవనము లవారిగుట చేత తదనుగుణ్యమగు ప్రజా ప్రభుత్వమిట నెలకొని యుండెను. భారతీయ తత్త్వముపై దొరతనము నిర్మింపబడినది. త్యాగమే భారతీయుల ఆదర్శము. సర్వమును త్యజించి, వనవాసముల కాలము గడుపుచు కేవల లోక సంగ్రహణమునకు జీవించిన ఋషి పుంగవులు వారును

శాసనులై రాజాస్థానము నలంకరించి రాజభృత్యులయి రాజుచేత పరిపాలనము గావించిరి.

ప్రజలకే తాను నిరంతరము భృత్యుడనను తలంపుచేత ప్రజల కించుక బాధ కలిగిన తాను బాధపడినట్లు తలంచిన రాజులంచే లోకమునకు కంటకము లేకుండ పాలించిరి. ఇక ప్రజలు తమ దైనిక జీవయాత్రకు సంబంధించిన వ్యవహారములను తామే పరిష్కరించుకొనుచు రాజానుకంపితులై యుండిరి.

ఇట్టి మహోత్కృష్టమయిన రాజ్యాంగము భరతవర్షము గలిగియుండినది. పాలకునకు పారితోషకమయి నవ్యాజప్రేమ సహాయము ప్రజలను నిర్లక్ష్యము చేసిన ప్రభువు మహాపరాధియని తలుపబడుటచేత, రాజ్యము సుభిక్షమయి యుండె.

నేటి స్వదేశ సంస్థానాధిపతులును, గొప్ప జమీందారులు నాటి మహారాజుల వంశములవారయి ఆయాచార వ్యవహారములు నేటికి వీరియందు గలవు. ఈ రాజ్యముల నివసించు ప్రజలును, నూతన నాగరికతా ప్రవాహ కల్లోలములకు గురి గాక శాంత జీవనులయిన వారుగాని, క్రొత్తపాతలన్నట్లు సందిగ్ధ సమయము కొంతవరకు గలుగక పోలేదు. ప్రాచీన సిద్ధాంతములకు సరియగు చలామణి లేక త్రుప్పుపట్టిన విషయము నిజమే. గాని ప్రజలు మాత్రము 19 వ శతాబ్దమునాటి యాందోళనమును నేడు బూనినచో మనమొక శతాబ్దము వెనుకబడిన వారగుదుము. పూర్వపు హైందవ రాజకీయ సంస్థాపనల ఫక్కికి నేటి ఐరోపీయ జాతుల దొరతనముల ఫక్కి దిగుచున్నది. భరత వర్ష మితర ఖండములలో మార్గదర్శి అయిన రీతినే రాజ్యాంగ నిర్మాణమునందును ప్రోత్సాహమునుండగా, మన నిర్మాణముల నిర్మూలింప వలయునని అటనట కొన్ని కృత్రిమ సంఘములను సేరట బయలుదేరుట దేశాదృష్ట మనవలయును, గల్లివరువంటి మహనీయులు రాజ్యాంగ నావలను లోక కళ్యాణమునకయి నడుపుచుండ, కొందరు లిలిపుటులు, ఆక్రందనములను గావించిన నేమి లాభము కలుగ గలదు? పాలకుల హృదయమునను ప్రజాభ్యుదయము వంకకు మహదాశయ ప్రేరితము కావలయునుగాని, పుల్లటి ద్రాక్షలన్న నక్క ఫక్కి పరిహాసాస్పదము లోకము శాంతియుతమయి ఆందోళనము సక్రమమై, ప్రజానుకూలమయిన మేలు కంటకాస్పదమైన నపుంసకత్వాలనము కర్తవ్యము. దేశక్షేమంకరులగు ప్రజలు, ప్రభువులు, నిరుపక్షములును పై సిద్ధాంతమును అన్వయించుకొనగలరు.

---

సక్రమాందోళనా పద్ధతులపై నారంభింపబడిన నెల్లూరు జిల్లా జమీందారీ రయితు సంఘము ఫక్కి దినదినము నూతనాకృతిని గాంచుచున్నది. ప్రారంభమున జమీందారీ యందలి పాలనా లోపములు జమీందారులు సవరించి రయితులకు సౌకర్యములు చేకూర్పవలయునని సంకల్పింపబడుటచే సర్వజనామోదకరమై యుండినదిగాని నేడు పరిస్థితులు వికటించినవి. సదయుల యుదారభావములు స్వార్థపరులకు బలహీనములుగా గన్పడనాగినవి. నీతిం బురస్కరించుకొని జమీందారీయందు శాసనోల్లంఘన కార్యక్రమము ప్రారంభమయినది. రయితును, జమీందారుడును బద్ధుడయిన శాసనమును పాలింప వలసిన ధర్మము దొరతనమువారిది. శాసన పరిపాలనమునకు దరిద్రుడు ధనికుడు సమానులే. అక్రమములు అన్యాయములు, అరాచకములు, తలయెత్తినపుడు దొరతనము వారు తమ ధర్మమును నిర్వహింపక తప్పదు. నిర్వహింపకున్న అధికార సన్యాసులగుదురు. ఇటీవల వెంకటగిరి పరిసరములందు గావింపబడుచుండు నాందోళనమునందు దొరతనమువారు కల్పించుకొనుట శ్లాఘనీయము అఖిల రాజకీయ సమస్యా సందర్భమున రాజీ షరతులకు లోబడి తాటస్థ్యము వహించుటయు, స్థానిక శాసన ధిక్కార సందర్భమున జోక్యము కలుగజేసికొనుటయు, పరిపాలనా ధర్మ నిర్వహణమనియే తలచెదము దొరతనమువారు మాత్రము తమ శాసన నియముల వారక స్వధర్మ నిర్వహణము గావించి, కృతకృత్యులయ్యెదరుగాక.

---

రౌండు టేబిల్ దిన దిన వార్తలు నిరుత్సాహ జనకములు. హిందూ మునల్మానుల సమస్య పరిష్కార దూరమయి, బాధించుచుండగా సంస్థానముల సమస్య తలయెత్తినది. ఆర్థిక సమస్యల నిర్ధారణ గావించు సబ్ కమిటీవారి అభిప్రాయములు వెలువడు వరకును, స్వదేశ సంస్థానములవారు ఫెడరేషనులో చేరు విషయము తీర్మానము గాదని, అందరు సంస్థానాధీశుల అభిప్రాయమని సర్ హైదరుగారు తెలిపిరి ఈ కమిటీవారు సలహాల నొసంగుటకు కనీస మొక వత్సరమయిన పట్టునట! సత్వరస్వరాజ్య సిద్ధికి చక్కని సోపానములు నిర్మితములగుచున్నవి. మహాత్ముడు తన నిరుత్సాహమును మరొక సారి వెల్లడించినాడు. సహజముగ నిరాశ నెరుగనివాడుగనుక నింకను వేచియుండెనను పటేలుగారు మాత్రము ఘంటాపథముగ చాటుచున్నారు హైందవ స్వరాజ్య సంకల్ప వినాశమునకే చిత్రములయిన పన్నాగములు బన్నబడినవని దీర్ఘ దర్శులెల్లరును గ్రహింపగలరు.

---

# నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు వారికి చేనిగుంట గ్రామస్థులు చేయు విజ్ఞాపనము.

అయ్యా,—

యీ జిల్లాబోర్డువారి పాలనక్రింద జిల్లా అంతయు లోబడియున్నది. వీరికివచ్చు వసూలులో యెక్కువ మొత్తము రైతువారి గ్రామాదులకంటే జమీందారి గ్రామరైతుల వద్దనుండి వసూలు కాబడుచున్నది. యేలననగా యీజిల్లాలో జమీందారి గ్రామాదులు యెక్కువగా నుండుట చేతనున్ను రైత్వారీ గ్రామాదుల కంటె జమీందారీ గ్రామముల శిస్తు హెచ్చు అగుట చేతనున్ను యెక్కువ మొత్తము రాబడుచున్నది. యిట్లు జాస్తిగా మావద్దనుండి వసూలు అగుచున్నను. మాకు కలుగు లాభములుమాత్రము అతి స్వల్పముగా యున్నది. యీ విషయమును యేదైనా రెండు తాలూకాలను పరీక్షించి నల్లయిన స్పష్టపడగలదు. గూడూరు తాలూకా యందు రైత్వారీగ్రామములే నూటికి తొంబది పాళ్ళుండును. పోలూరు డివిజనునందు రైతువారి గ్రామములు నూటికి పదికూడా లేవు. యీ రెండు తాలూకాలలో జిల్లాబోర్డువారు చేయించినవిన్ని చేయనుద్దేశించి యున్నవిన్ని పనులను సరిపోల్చి చూచిన యెడల మాకు జరుగుచుండు అక్రమములు నష్టములు తేటపడ గలవు.

రైతువారి గ్రామములకున్ను జమీందారు గ్రామములకున్ను వుండు వ్యత్యాసముకంటే జిల్లా కొసయందుండు వారికి జరుగు సహాయములు బొత్తుగా లేవనియే చెప్పవచ్చును. సూళ్లూరు పేటకు దక్షిణముగా జిల్లా 20 మైళ్ళు వ్యాపించి యుండినన్ను, జిల్లాబోర్డువారికి లేదనియే తోచినట్లున్నది. బోర్డు పుట్టిన నాటినుండి నేటివరకు బోర్డువారు చేసిన సహాయము లొకట్టైన్ని లేవు జిల్లాబోర్డువారు వేయించిన రోడ్లుగాని త్రవ్వించిన బావులు గుంటలుగాని, ఆస్పత్రులుగాని, స్కూళ్ళుగాని, మరి యితర సహాయములుగాని, బొత్తుగాలేవు. పెద్ద పెద్ద గ్రామాదులకున్ను బేరీజులు జాస్తిగా వసూళ్ళు అయ్యే గ్రామాదులకున్ను ముందుగా సౌకర్యములను కల్పించ వలసినదనే సూత్రమునుబట్టి పరీక్షించినను కూడా కనబడను యేలననగా చేనిగుంట గ్రామము, జిల్లాలో సరాసరి గ్రామముకంటే మూడునాలుగింతలు జాస్తీ? గ్రామము జనసంఖ్యయు నట్లే యున్నది. బేరీజు 5-6 యింతలు. యెక్కువగా యుండును. యిట్టి గ్రామమునకు వక్క సౌకర్యమునైనను యిదివరకు చూచించినట్లు తోచదు. ను దను వూరిమధ్యయుండు మంచినీళ్ళ త్రాగే గుంటకూడా అనేక పర్యాయములు రిపేరీలు చేయించమని పిటీషనులు పెట్టుకొని యుండినన్ను, తాలూకా బోర్డుస్కూలు నొక దానిని నెలకొల్ప వలయుననికూడా అనేక పిటీషనులు పెట్టుకొని యుండినన్ను, గుంట రిపేరుగాని బోర్డుస్కూలుగాని తాలూకా బోర్డువారుకూడా చేసియుండలేదు. మేము సంవత్సరం 1.కి 8-9 వేలు బేరీజు చెల్లించుచుండియు మాకు ప్రతిఫలము మాత్రం బొత్తుగాలేదు. యిందువలన బోర్డు వుండినను మాకు బొత్తిగా నిష్ఫలమే అగుచున్నది.

ఎక్కువ తాలూకాబోర్డు మెంబర్లుగాని వుండు గ్రామాదులతో వారి వారికి కావలసిన సౌకర్యములు మాత్రం చాలినంత చేసుకొని వున్నారు. యిది అంతయు పరమ రహస్యము. యీ గొడవలు చాలాయున్నవి, మెంబరు గలిగిన గ్రామం వకటికి చేయించిన పను లంతమాత్రమైనా సూళ్లూరుపేటకు దక్షిణంగా యుండు గ్రామాదుల కన్నింటికిన్ని, చేయించిన యెడల బాగాయుండెడిది. మా గ్రామాదులలో నివసించు ఒక్కడైనను, మెంబరుగాయుండక పోవడమే ముఖ్య కారణముగా యేర్పడుచున్నది. మా గోషను విచారించు వారేలేరు. మెంబర్లు, వారి వారి సౌకర్యములను మాత్రం చూచుకుంటున్నారు. అందులో కొంతమంది కంట్రాక్టులను సంపాయించుకొని లాభపడుచున్నారు. మెంబరు యెట్టి లాభమును బడయ గూడదను సూత్రము మరచిపోయి యితరుల సౌకర్యములను చూడని మెంబర్లతో చెప్పుకొనుటచే లాభములేదు గాన, తమకే విన్నపించుకోవలసి వచ్చినందున విన్నపించుకోవడమైనది. తమరియినను మా యందు కటాక్షముంచి మా యిబ్బందులను విచారించి నిజమని తోచిన వారికి పరిహారములు కలిగించెదరని ప్రార్థించుచున్నాము.

చేనిగుంట గ్రామరైతు.

---

స్వతంత్ర రైతు పత్రికా సంపాదకునకు:—

అయ్యా,

వెంకటగిరి జమీందారి రయితు మహాసభలు 20-10-31 మంగళవారమున నాడు జరుగు ననియు, ఆ దినమే వెంకటగిరి స్టేటు కౌన్సిల్ కమిటీ అను వెంకటగిరి శాసనసభ యెన్నికలు జరుగుననియు ప్రతి తాలూకా నుండి యిద్దరిని యెన్నుకొన బడుననియు వీరు ప్రజా ప్రతినిధులై రాజాస్థానమున రాజ్యాంగము నంతయు నడుపుచుందురనియు స్వతంత్ర రయితు పత్రికలో ప్రకటించి యున్నారు. అట్లు జరుగు నెడల రయితులకు శ్రేయోదా

యుక్తమే పనియు సంతసించ వలసినదే. అయితే తాలూకాకు యిద్దరు యెన్నుకో బడుట అవగా వారిని పంచాయతీ సభ్యులు యెన్నుకొనెదరా. లేక ఆ తాలూకా రయితులందరు చేరి యెన్నుకొనెదరా. సభకు వచ్చినవారే యెన్నుకొనెదరా. అనునది స్పష్టముగా తెలుపలేదు అందును గురించి రయితులు సంశయములో నున్నారు గనుక అట్టి సంశయమును నివృత్తి చేయవలయునని స్వతంత్రరయితు పత్రికను కోరుచున్నాను.

వేనాటి మునుస్వామి రెడ్డి.

---

## IN THE COURT OF THE DISTRICT JUDGE OF NELLORE.

O. P. 66 OF 1931.

Garidipudi Chengamma ... PETITIONER.

Versus.

## Notice.

ఈ పెంపుడు లేట్ గరిడిపూడి వెంకటాద్రి నాయుడు శెట్టి తల్లిన్ని వారసురాలు ఆయున గరిడిపూడి చెంగమ్మ సదరు వెంకటాద్రి నాయుడు తాలూకు ఆస్తికి సదరు వెంకటాద్రి నాయుడు శెట్టి తే 27-10-29 దీన వ్రాయించి వుంచిన వీలునామాపట్టి సదరు వెంకటాద్రి నాయుడు శెట్టికి రావలసిన బాకీలను వసూలు పరచుకొనుటకుగాను హైకోర్టులో వారసు సర్టిఫికేటుకు పిటిషన్ దాఖలు చేసుకొనియున్నది. సదరు పిటిషన్ తే 5-11-1931 దీకి పగలు 10 గంటలకు సదరు కోర్టులో పరిష్కారమునకు వచ్చుచున్నది. గనుక యిందుకు ఏమయిన ఆక్షేపణ చేయదలచు కున్నవారు సదరు తేదీన కోర్టుకు స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరయి తెలియపరచు కొనవలసినదిగా యీ పబ్లికేషన్ వల్ల తెలియపరచడమయినది.

Pleader for Petitioner

B. ANNASWAMI IYER, B.A.,
1st Grade Pleader,
**NELLORE.**

---

## మునిసిపల్ ఎన్నికలు 15 వవార్డు.

ఈ వార్డులందు టిప్పుసు రోడ్డులో కొంత భాగము, కొత్తవీధి, మంగలవీధి, ముత్తరాజువారి వీధి, ఆచారి వీధిలో కొంత భాగము, మందరగిరివారి వీధి, వేణుగుంట వారి వీధి, వెంకటాచలముడి వీధి, చిన్న బజారులో కొంత భాగము చేర్చబడినవి. ఈ వార్డుకు మ॥ రా॥ రా॥ శ్రీ ఆనం చెంచు సుబ్బారెడ్డిగారు అభ్యర్థిగ నిలచినట్లు తెలియుచున్నది ఇట్టివారు అభ్యర్థిగ నిలుచుట ప్రజల అదృష్టమనియే చెప్పవచ్చును వీరు యువకులు బక్కభిక్కుల కెరుంగని నిరాడంబరులు, విద్యాధికులు, బీదలయందు వీరికి గల దయ, ఆదరము, ఇతరులకు సహాయము చేయుటయందు వీరికిగల ఉత్సాహము అందరికి తెలిసియే యున్నది వయస్సున చిన్నవారయినప్పటికిని వీరి న్యాయబుద్ధి పక్షపాతరహిత ప్రవర్తనము ... వీరి తండ్రిగారు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఉద్యోగములో నుండినను వీరు మాత్రము కాంగ్రెసు వారందు ఎక్కువ అభిమానమును చూపుచున్నారు. ఇట్టివారు ప్రజాసేవ చేయుటకు సిద్ధముగానున్నందున, వీరిని ఏకగ్రీవముగ ఎన్నుకొనుటకు మారు ఇతరులు వీరితో పోటీచేయుట చూడ మిక్కిలి శోచనీయము గనుక ఓటర్లు తమ స్వతంత్రబుద్ధిని ఉపయోగించి మోసాలకు లోనుగాక, వదలక ఎక్కువ అర్హులయిన శ్రీ ఆనం చెంచుసుబ్బారెడ్డిగారికే తమ ఓటుల నిచ్చి వారినే తమ ప్రతినిధిగ ఎన్నుకొని శ్రీ రెడ్డిగారికి ప్రజాసేవ చేయుటకు తగు అవకాశము కలుగజేయుదురుగాక.

పురవాసి.

---

# వార్తలు.

## మద్యపు పికెటింగు.

### ప్రభుత్వపు ఉత్తరువు.

స్థానిక స్వపరిపాలక సంస్థలగు మునిసిపలు సంఘములు, లోకలు బోర్డులు, పికెటింగు చేయించరాదనియు, పికెటింగు చేయు యితర సంస్థలకు ధన సహాయము చేయరాదనియు, పికెటింగుకు కావలసిన ద్రవ్యము [illegible] వస్తువులుకూడా సరఫరా చేయరాదనియు, మునిసిపలు కౌన్సిళ్ళు, లోకలుబోర్డులు ఇన్స్పెక్టరు పికెటింగుకగు ఖర్చులను మంజూరు చేయరాదనియును ఉత్తరువు గావింపబడినది.

◆ ◆ ◆

ఇండియాలో వివిధ [illegible] కేంద్రములకును యూరోపు వాయు వార్తా ఏర్పాటులు ఇండియన్ రేడియో కంపెనీవారు జరుపుచున్నారు.

◆ ◆ ◆

### డైవోర్సులు.

డైవోర్సులు క్రైస్తవులలో కేథలిక్కు శాఖవారు ఏవిధమునను, హిందూమతమువారు అంగీకరింపరు. రష్యాలో భార్యాభర్తలిరువురిలో నే యొకరు డైవోర్సుకు దరఖాస్తు పెట్టుకొనినను, అంగీకరింపబడును. దంపతులన్యోన్యము ఇష్టపడినయెడల వారు డైవోర్సు చేసికొనుటకు స్వాతంత్ర్యమిచ్చెదరు. ఇంగ్లాండులో మాత్రము వ్యభిచార దోష కారణమునతప్ప డైవోర్సు సమ్మతింపబడదు. అమెరికాలో నొకరాష్ట్రమునకున్నట్లు మరొకదాని యందులేదు.

◆ ◆ ◆

తంజావూరు తెలుగు లైబ్రరీలో దాదాపు 25600 సంస్కృత గ్రంధములు గలవు. సుమారు 700 తెలుగు గ్రంథములున్నవి. తెలుగు గ్రంథములన్నియు తాటాకులమీద వ్రాయబడియున్నవి: 16,17 శతాబ్దములలో రచింపబడిన నాటకములు, వేదాంత శాస్త్రములు, సంగీత గ్రంధములు యీ గ్రంథాలయమున గలవు.

◆ ◆ ◆

## అమెరికావారి వ్యాపారము.

ఎగుమతులు.

| | | |
|---|---|---|
| యుద్ధమునకు పూర్వము సం 1 కి | 2040 | లక్షల డాలర్లు. |
| 1925 సం | 4230 | ,, |
| 1930 సం | 3150 | ,, |
| 1931 సం జనవరి | 2450 | ,, |
| 1931 సం మార్చి | 2150 | ,, |

దిగుమతులు.

| | | |
|---|---|---|
| 1929 సం 1 కి | 3150 | లక్షలు |
| 1930 ,, | 2150 | ,, |
| 1931 ,, | 1850 | ,, |

◆ ◆ ◆

# విశ్రాంతిభవనము, నెల్లూరు.

## బైటవారలకిచట గల సౌకర్యము మరెచటను లభ్యపడదు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులనుబట్టి మా భవనములో భోజన ఛార్జీలు తగ్గించవలయునని మా మిత్రులు సలహా నొసంగుటచే నష్టకష్టములను లెక్కచేయక తగ్గించడమైనది.

శక్తిలేని నెల్లూరు విద్యార్థులకు మామూలుగా నొసంగు అన్ని పదార్థములతోటి పూట 1-కి భోజనం 0-4-0 మాత్రమే.

మా భవనములో యేర్పాట్లన్నియు ఆరోగ్యముగను, పరిశుభ్రముగను రుచికరముగను వుండియు సామాన్యులకు సయితము రాకపోకలు గలుగునట్లు యేర్పాట్లు చేసియున్నాము. ఆంధ్రులు తప్పక మాకు ప్రోత్సాహము చేయ ప్రార్థన.

| | |
|---|---|
| పూట 1-కి భోజనము | 0—4—0. |
| నెల 1-కి భోజనము | 10—0—0. |
| స్పెషల్ భోజనము పూట 1-కి | 0—6—6. |
| మేలురకం కాఫీ కప్ 1-కి | 0—1—0. |

గదులు, స్నానములు, టిఫిన్లు, వగయిరాలకు ప్రత్యేక చార్జి.

డి. శేషారెడ్డి, ప్రొప్రయిటరు.

# ఆయుర్వేదఫార్మసీ,

## గాంధిచౌక్, నెల్లూరు.

మహాశయులారా!

భారత దేశమున దేవసమానులగు మహనీయులు ప్రజాసంరక్షణార్థమై మహత్తరమగు కృషిసల్పి ఉత్తమములగు ఆయుర్వేద ఔషధ శాస్త్రములను నిర్మించియున్నారు. అట్టి ఉత్తమమగు గ్రంథములు అనేకములుండగా అనేకులు నవనాగరిక వైద్యులు అట్టి శాస్త్ర పరిశోధన, శాస్త్ర ఆచరణ, ఆలస్యమనియు, ఆదాయములేదనియు, కృత్రిమ కల్పితశాస్త్రములనుండు పట్టాలను తాత్కాలికముగా తయారుచేసి ప్రజలను మోసపుచ్చుటయేగాక, ఆయుర్వేద ఔషధ ప్రభావములకును, తత్సంబంధమైన వైద్య గ్రంథములకును తీరని కళంకము నాపాదించుటంబట్టి ఆయుర్వేద ఔషధములు శాస్త్రయుక్తముగా తయారుచేసి, అనుభవయుక్తముగా నొసంగిన యెడల సమస్త కఠిన వ్యాధులను, నిర్మూలము చేయుటకు ఆయుర్వేద ఔషధములకు శక్తిగలదని, తెలుపుటకుగాను ఈ ఫార్మసీని మా సింహపురమున నెలకొల్పినాము. ఇచ్చట తయారుచేయబడు ముఖ్యమగు ఔషధములను తామెల్లరందరును ప్రయోగించి దానియొక్క ఫలమును అనుభవింప ప్రార్థన.

ఇచ్చట తలచమురులు. లేహ్యములు, చూర్ణములు. భస్మములు, మాత్రలు, పర్పటాలు, అరిష్టములు, ఆసవములు, రసాయనములు, వంట ఔషధములు, తయారు చేయబడుచున్నవి. కల్తీ ఔషధములను వుపయోగించి లేని కష్టములను తెచ్చుకొనక, మాచే తయారుచేయబడు ఔషధములనే వుపయోగించుడు.

ఆయుర్వేద ఫార్మసీ,
గాంధిచౌక్, నెల్లూరు.

దేశిరెడ్డి శేషారెడ్డి,
ప్రొప్రయిటర్.

Editedand Published by D. Sesha Reddy and Printed at the Simhapuri Press, Nellore.